రైల్వే స్టేషన్‌లో చిన్నారి కిడ్నాప్

గంటల వ్యవధిలోనే పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఒక చిన్నారి కిడ్నాప్‌నకు గురయ్యాడు. ఆర్‌పిఎఫ్ పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించారు. మహిళ వద్ద నుంచి బాలుడిని యువతి ఎత్తుకుని తీసుకువెళ్లింది. గుంటూరు నుంచి సికింద్రాబాద్ చేరుకున్న ఒంటరి మహిళ వద్ద బాబుని గుర్తించిన ఓ మహిళ ఎలాగైనా ఆ బాబును ఎత్తుకెళ్లాలని భావించింది. ఈ క్రమంలోనే తల్లితో మంచిగా నటిస్తూ బాబుకి బిస్కెట్లు ఇచ్చి మంచిగా మెలిగింది. దీంతో ఆ తల్లి బాబుని ఆమెకు అప్పగించి వాష్ రూమ్‌కి వెళ్లింది. తల్లి అటు వాష్ రూమ్‌కు వెళ్లగానే వెంటనే ఆ మహిళ బాబును తీసుకుని పరారయ్యింది. సికింద్రాబాద్ నుంచి ఆటోలో బాలుడితో సహా మాయమైంది. వెంటనే విషయాన్ని గ్రహించిన తల్లి ఆర్‌పిఎఫ్ సిబ్బందని కలిసింది. బాలుడిని రక్షించేందుకు పోలీసులు వెంటనే రంగం లోకి దిగారు. మహిళను పట్టుకు నేందుకు నాలుగు ప్రత్యేక టీంలను పోలీసులు ఏర్పాటు చేశారు. గంటల వ్యవధిలో పోలీసులు కేసును ఛేదించారు. బాబును తీసుకొచ్చి తల్లికి అప్పగించారు. సిసి పుటేజ్ ఆధారంగా చిన్నారిని తీసుకువెళ్తున్న మహిళను గుర్తించి, వెంటనే ఆమె వెళ్లే ఆటోను గుర్తించి కవాడిగూడలో పోలీసులు పట్టుకున్నారు. కిడ్నాప్ చేసిన మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని బాబును తల్లికి అప్పగించారు.

కిడ్నాప్‌కు గురైన బాలుడిని తల్లికి అప్పగిస్తున్న పోలీసులు

హైదరాబాద్ వార్త

ఎంఎంటీఎస్ రైలుకు తప్పిన ముప్పు

భారీ శబ్దంతో ఒక్కసారిగా నిలిచిపోయిన రైలు ● ఆందోళనకు గురైన ప్రయాణికులు

బేగంపేట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : నగర పరిధిలో ప్రయాణిస్తున్న ఎంఎంటిఎస్ రైలు కు భారీ ముప్పు తప్పింది. ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో రైలు నిల్చిపోయింది. నెక్లెస్ రోడ్డు రైల్వేస్టేషన్ జంక్షన్ సమీపంలో శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. నాంపల్లి ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ భవానీ శంకర్ సరస్వత్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం గం 8.20నిల సమయంలో లింగంపల్లి నుంచి హైదరాబాద్ వెళుతున్న ఎంఎంటీ ఎస్ రైల్లో ఓవర్ హెడ్ ఇంజన్ సమీపంలో చెట్టు కొమ్మ పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో భారీ శబ్దంతో కుదుపునకు లోనై రైలు నిల్చిపోయింది. ఈ ఘటనతో రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా రైలు దిగి భయంతో పరుగులు తీసారు. విషయం తెలుసుకున్న ఆర్పీఎఫ్ పోలీసులు, దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. 15నిమిషాల్లో సమస్యను పరిష్క రించారు. మరో ఇంజిన్‌ను అమర్చి ప్రయాణీకులను సురక్షితంగా అదే రైలులో పంపించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో భారీ ప్రమాదం తప్పినట్లైంది.

టిటిడి ఆధ్వర్యంలో 3 నుంచి మనగుడి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జగన్నాధచార్యులు

సైఫాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: దసరా శరన్నరాత్ర మహోత్సవాలను పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మెద్చల్, వికరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 'మనగుడి' కార్యక్రమాన్ని అక్టోబరు 3వ తేదీ నుంచి నిర్వహిస్తున్నామని టిటిడి ఎఇవో జగన్నాధచార్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం తిరునిలయంలో ఆయన మనగుడి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక లలితా సహస్రనామ పారాయణం జరుగుతుందని, అనంతరం దుర్గాదేవిపై హరికథ కొనసాగుతుందన్నారు. 4వ తేదీ సాయంత్రం6 గంటల నుంచి లక్ష కుంకుమార్చన జరుగుతుందని, 5వ తేదీ సాయంత్రం విజయదశమి విశిష్టతపై ప్రవచనాలు కొనసాగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి సూపరింటెండెంట్ గిరికిరణ్, హరినాథ్, ధర్మాచార్య, డా.రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిగా బల్కంపేట ఎల్లమ్మ

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, సభ్యులు, భక్తులు

సంజీవరెడ్డినగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి శ్రీ మహాలక్ష్మీదేవిగా భక్తుల దర్శనమిచ్చారు. బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో శ్రీదేవి దసరా శరన్నవరాత్రోస్వముల సందర్భంగా శుక్రవారం శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి భక్తులకు శ్రీలక్ష్మీదేవి అంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యే అభిషేకాలు నిర్వహించారు. మూలవిరాట్ నందు కరెన్సీ నోట్లు, వివిధ పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా సామూహిక శ్రీ లక్ష్మీ కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ అలంకార పూజా కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చండీ హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ట్రస్టీ కె.సాయి బాబాగౌడ్, దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి ఎస్.అన్నపూర్ణ, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బల్కంపేట దేవస్థానంలో కూచిపూడి నృత్య ప్రదర్శన.. బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా నాట్య కళాకారిణి లక్ష్మీసౌజన్య తన నృత్య ప్రదర్శనతో ఆహుతులను ఆకట్టుకుంది.

కవయిత్రుల కవితాగానామృతంతో

ఘనంగా బతుకమ్మ కవి సమ్మేళనం

కుటుంబ సమాజ క్షేమాన్ని కాంక్షించే మానవీయ కలయికే బతుకమ్మ పండుగ : జూలూరు గౌరీశంకర్

రవీంద్రభారతి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : పూల, ప్రకృతి ఆరాధన పండుగ మహిళలు అందరూ కలిసి కుటుంబ, సమాజ క్షేమాన్ని కాంక్షిస్తూ తమ కష్టసుఖాల్ని కలబోసుకుని వలబోసుకొని మావవీయ కలయికతో జరుపుకొనే పండుగ బతుకమ్మ అని తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ అన్నారు. తల్లి కోడి పిల్లల్ని గ్రద్ధలనుండి రక్షించినట్లుగా కుటుంబ సమాజ రక్షణలో అప్పటికి ఇప్పటికి ఎప్పటికీ కీలకపాత్ర ఈ మహిళలదేనని, ఈ పాత్రను పోషిస్తున్న మహిళా కవులు, రచయితలు ఈ రోజు తమ కవితాగానం చేయడం విశేషమన్నారు. సమాజంలో ప్రమాదకర సంకేతాలొచ్చినప్పుడు సాహిత్య, సృజనకారులుగా ముందుండి అగ్రభాగాన నిలబడి సమాజాన్ని తమ కవితాశక్తి రక్షించాలని, కవితలు, కథలు నవలలు, పాటలు మొత్తం సమాజాన్ని జాగృతం చేసి దిశానిర్దేశం చేయాలని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం కలాలను పదునుపెట్టాలని జూలూరు కోరారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలను పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం నుండి ఐనంపూడి శ్రీలక్ష్మి అధ్యక్షతన బతుకమ్మ కవిసమ్మేళనం జరిగింది.

అవ్వతో పజ్జన్న మాటా మంతీ

అవ్వ ఫించన్ వస్తుందా.. వస్తుంది బిడ్డా. ఇంకా ఏమైనా కావాలా... నాకు రేకుల ఇల్లు ఉంది.. కట్టుకోడానికి పైసల్ కావాలే.. జాగా ఉంటే ఇల్లు కట్టుకోడానికి పైసల్ ఇచ్చే స్కీం వస్తుంది, రాగానే మొట్ట మొదట నీకే ఇస్తానంటు సీతాఫల్ మండి భవాని నగర్‌కు చెందిన వృద్ధురాలు నాగమణికి (75) పక్కనే నేలపై కూర్చొని మాటిచ్చిన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

రోడ్లపైకి బండ్లు తీయాలంటేనే..

బెంబేలు

గ్రేటర్ నగర రోడ్లపైకి బండ్లు తీయాలంటేనే జనం బెంబేలెత్తి పోతున్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి దాకా ఏదో పని మీద రోడ్డెక్కక తప్పని పరిస్థితి. ఈ క్రమంలో హడావిడిగా రోడ్లపైకి వస్తున్నామని, బండి చలనా బకాయిల సంగతి తమకు తెలిసేలోపునే వాహనా లను అలా పక్కకు తీయాలంటూ ట్రాఫిక్ పోలీసులు నిలువరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నగరంలో ఇక కొత్వాల్ కొరడానే

చలానాలపై అప్పుడే రోడ్డెక్కిన పోలీసులు

బెంబేలెత్తిపోతున్న వాహనదారులు

తక్కువ పేమెంట్‌కు మరోసారి అవకాశం కోరుతున్న కొందరు

చలానాలకు ఎవరు అతీతం కాదంటున్న పోలీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : నగర రోడ్లను ఫ్రీగా చేసి ట్రాఫిక్ జామ్‌లను నియంత్రిస్తామని నగర కొత్వాల్ సివి ఆనంద్ రెండు రోజుల క్రితం అలా ప్రకటించారో లేదో.. ట్రాఫిక్ పోలీసులంతా శుక్రవారం ఉదయం నుండే రోడ్లెక్కి విధుల్లో నిమగ్నమయ్యారు. రోడ్ల కూడళ్లలో ఆగే కాసేపటిలోనే వాహనాల వద్దకు వచ్చి చలానాలను చెక్ చేస్తున్నారు. అసలే వానం కాలం, ఆపై డ్యూటీలు సహా నిత్యం ఏదో పని మీద మహానగర రోడ్లపైకి రావాల్సి వస్తోందంటున్నారు. నగర పౌరులే కాదు, నగర శివారుల్లోని పలు గ్రామాల వారు సైతం ఏదో పనిమీద పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉంటాయంటున్నారు. కాని రోడ్డు ఎక్కే క్రమంలో తలపై హెల్మెట్ ఉన్నదీ లేనిదీ కూడా చూసుకోకుండా వస్తున్న కొందరు వాహనదారులు చలాన్లకు భయపడుతున్నారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి బాగా పొద్దు పోయే వరకు కూడా "వారి పని వారు నిరంతరాయంగా చేసేస్తూనే ఉన్నారు. ఫలానా వాహనానికి ఇంత మొత్తం ఉందంటూ వారు అక్కడే సదరు చలానాకు సంబంధించిన రసీదులకు సంబంధించిన కాగితాలను చూపించి వాహనాలను పక్కన నిలుపుదల చేసేస్తున్నారు. దీంతో వాహనదారులు నడిరోడ్డ కూడళ్ల వైపు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వీలైతే కాలనీల గుండా సందుగొందుల్లోంచి వస్తున్న యువకులు ఉంటున్నారు. అయితే ఇప్పుడు దారి మార్చి తిరిగే పరిస్థితి కూడా లేకుండా ట్రాఫిక్ విభాగంలోకి అదనపు సిబ్బందిని నగర కొత్వాల్ సివి ఆనంద్ మోహరింపజేస్తున్నారు. శుక్రవారం నాడు ఉదయం నుండి ఉన్నతాధికారులు సైతం స్వచ్ఛందంగానే రోడ్లపైకి వచ్చి డ్యూటీల్లో నిమగ్నం అయ్యారు కూడా. ఈ క్రమంలో వాహనదారులు అటువైపు వెళ్లాలంటేనే జంకుతున్నారు. రోడ్డు ఎక్కితే హెల్మెట్ లేదని ఫోటోలు తీసి తమ సెల్ ఫోన్లకు మెస్సెజ్‌లను పంపిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు.

కొందరు తమ సెల్‌ఫోన్లకు వచ్చిన సదరు చలానాలను చూసి అబ్బో ఇంత ఫైనా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాడు ప్రధాన రహదారులపై ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనిపించింది. అసలే శుక్రవారం కావడం, మద్యాహ్నం వేళ ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు మసీదులకు వస్తుంటారని, ఈ సమయంలో శాంతి భద్రతల్లో భాగంగా ప్రతి రోజు రోడ్లపై వాహనాలను ఆపి తనిఖీలు చేస్తున్నామని పోలీసులు చెబుతున్నారు. ఏదో తరగతి, ఎనిమిదో తరగతి చదువుతున్న చిన్నారులు కూడా రయ్ మంటూ రోడ్లపై దురుసుగా వస్తున్నారని, అలాంటి వాహనాలను ఆపి వారికి అవగాహన కల్పిస్తామని చెబుతున్నారు. అందులో భాగంగానే తాము రోడ్లపై డ్యూటీలు చేస్తున్నామంటున్నారు. కాగా అందులో భాగంగానే పోలీసులు నిత్యం వాహనాలను ఆపి తనిఖీలు చేస్తున్నామంటున్నారు. ముఖ్యంగా ట్రిపుల్ రైడింగ్, విత్‌ఔట్ హెల్మెట్, విత్‌ఔట్ లైసెన్స్, పొగ అధికంగా వెదజల్లే ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్లకు చలానాలు వేయనున్నట్లు చెబుతున్నారు. కాగా సిబ్బంది పెద్ద సంఖ్యలో మోహరిస్తుండడంతో నగర వాహన దారులకు చలనాల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది. దారి కాచి వెనుక వైపు నుండి ఫోటోలు తీసేందుకు మరింత సిబ్బంది విధుల్లోకి వచ్చే ఛాన్స్ ఉంటుందని తెలుస్తోంది. అలాగే వాహనాలు ఆపి పెండింగ్‌లో ఉన్న చలానా డబ్బులు కట్టేంత వరకు వదలకుండా పోలీసులు వసూళ్లకు పాల్పడుతారని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి దసరా సెలవులు కావడంతో స్కూళ్లు లేవని, సెలవుల కంటే కొద్ది రోజుల ముందైతే పిల్లలను పాఠశాలల్లో దింపి వచ్చేందుకు వెళ్తున్న క్రమంలో ఉదయం పూటనే ట్రాఫిక్ పోలీసులు ఫోటోలు కొట్టి చలాన్లను తమ సెల్ ఫోన్లకు పంపించారని వారు వాపోతున్నారు. కొందరైతే వాహనాలకు ముందు వైపు మాత్రమే నెంబర్ ప్లేట్‌లు ఉంచి వెనుక వైపున నెంబర్ ప్లేట్‌లు లేకుండా జాగ్రత్త పడుతున్నారు.

కొత్వాల్ సారూ.. మరో సారి తగ్గింపు ఇవ్వరూ

అప్పట్లో కరోనా సంక్రమణం కారణంగా విధులు చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఆ కారణంగా పెండింగ్‌లో ఉన్న చలానాలను కట్టలేక పోయామని చెప్పడంతో రాచకొండ, సైబరాబాద్, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు 75 శాతం వరకు డిస్కౌంట్ ఇచ్చారని పలువురు గుర్తు చేస్తున్నారు. మార్చి 1, 2022 నుండి మార్చి నెలాఖరు వరకు సమయం ఇచ్చి చలానాలో 75 శాతం వరకు తగ్గింపు ఇవ్వడంతో మొత్తం చలానాల్లో 65 శాతం చలానాలను తాము హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్‌లకు ఈ ఖాతా ద్వారా చెల్లించామని గుర్తు చేస్తున్నారు. మొత్తం తెలంగాణ వ్యాప్తంగానే దాదాపు 3 కోట్ల చలానాలు క్లియర్ అయ్యాయని వారు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఇప్పుడు కూడా అలాంటి తగ్గింపు ఒకటి మరో సారి ఇస్తే బావుంటుందని వాహన దారులు నగర కొత్వాల్ సివి ఆనంద్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా ట్రాఫిక్ చలానాలకు ఎవరు అతీతం కాదని తమ పోలీస్ వాహనాల చలానాలను కూడా తాము కడుతున్నామంటూ తాము కట్టుకున్న చలానాలతో నగర పోలీసులు ట్విట్టర్ వేదికగా సర్ది చెప్పేందుకు ప్రయత్నిస్తుండడం గమనార్హం.

ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యమే కారణమా..?

కల్తీ మద్యం వ్యవహారాలను అరికట్టేందుకు తరుచుగా తనిఖీలు నిర్వహించాలి. వైన్‌షాపుల్లో మద్యం శాంపిళ్లు తీసి ల్యాబ్‌ల్లో పరీక్ష చేయించాలి. మరోవైపు నకిలీ మూతల తయారీదారులు, పంపిణీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అక్రమాలకు పాల్పడే మద్యం వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కానీ ఎక్సైజ్‌శాఖలో ఈ తరహా చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలు, మూమూళ్ల వ్యవహారాలే ఈ నిర్లక్ష్యానికి కారణమేమోనన్న ఆరోపణలు వినిసిస్తున్నాయి.

పండగపూట కల్తీ

రెచ్చిపోతున్న లిక్కర్ మాఫియా

ఖరీదైన మద్యంలో నాసిరకం మిక్సింగ్

శివారు ప్రాంతాలే అడ్డాలుగా సాగుతున్న దందా

హైదరాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: దసరా పండుగ నేపథ్యంలో మద్యానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో పలువురు కల్తీగాళ్లు రెచ్చిపోతున్నారు. ఖరీదైన మద్యాన్ని దర్జాగా కల్తీ చేస్తున్నారు. కంపెనీ, ఎక్సైజ్ శాఖ సీల్‌ను ఏ మాత్రం కదలించకుండా అందులోని మద్యాన్ని చాకచక్యంగా కొంత తీసి.. ఆభాగాన్ని ఛీప్‌లిక్కర్‌లతో నీళ్లను కలిపి విక్రయిస్తున్నారు. దీంతో ఖరీదైన మద్యం తాగుతున్నామని ఫీలయ్యే వారు ఇలాంటి కల్తీ మద్యం బారినపడి ఆరోగ్యాన్ని డబ్బును కోల్పోతున్నారు. ఇటీవల నగర శివారు ప్రాంతాల్లోనే ఇలాంటి కేసులు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. వైన్‌షాపులు నిర్వహించే పర్మిట్‌రూముల్లో, బార్లలో ఇలాంటివి ఎక్కువగా జరుగుతన్నాయి. గతేడాది దసరాకు ముందు కొండాపూర్ వైన్స్‌లో కల్తీమద్యం విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించగా పలు బ్రాండ్లకు చెందిన 80మద్యం సీసాలను కల్తీ చేసినట్లు గుర్తించి దుకాణాన్ని సీజ్ చేశారు. అలాగే కొత్తపేట్‌లో ఓ వైన్స్‌లో దాడులు నిర్వహించి కల్తీ మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు కల్తీకి పాల్పడుతున్న వారికి అదుపులోకి తీసుకున్నారు.

మూతలు కొట్టేందుకు ప్రత్యేక సిబ్బంది.. మూతలు కొట్టడంలో నైపుణ్యం కలిగినవారు సాధారణ ఆఫ్, ఫుల్ బాటిళ్లు మొదలుకొని ఖరీదైన బాటిళ్ల వరకు కల్తీ చేస్తుంటారు. అయితే బార్లలో ఐబి, ఓసి ఫుల్‌బాటిళ్ల నుండి మద్యాన్ని తీసి ఖరీదైన బాటిళ్లలో కలుపుతూ కల్తీకి పాల్పడుతున్నారు. మరికొన్ని బార్లలో ఏకంగా బాటిళ్లలో వేరే కంపెనీకి చెందిన మద్యం కాకుండా మినరల్ వాటర్ కలుపుతూ యథేచ్ఛగా కల్తీకి పాల్పడుతూ మద్యం ప్రియులు జేబులకు చిల్లు పెడుతున్నారు. వైన్స్‌ల్లో మూతలు కొట్టే ఆనవాయితీ ఇటీవల కాలంలో బార్లకు ఎగబాకింది. అయితే నగర శివార్లలో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించుకుంటున్నారు. రాత్రి సమయాల్లో ఇద్దరుచొప్పున మూతలు కొట్టేవిధుల్లో ఉంటున్నట్లు సమాచారం. కల్తీ చేసిన మద్యాన్ని చాలా చాకచక్యంగా మందుబాబులకు అంటగడుతున్నారు. మొదటిరౌండ్‌లో కోరుకున్న మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. రెండోరౌండ్ కోరితే ఒరిజినల్ లిక్కర్‌లో కొంత మొత్తాన్ని కల్తీచేస్తారు. మూడో రౌండ్ కోరుకున్న వారికి దాదాపు కల్తీ మద్యం లేదా వేరేబ్రాండ్‌లను సరఫరా చేస్తున్నారన్న ఆరోణలు వినిపిస్తున్నాయి.

దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో మోదీ పాత్ర అమోఘం: ఎంపి డాక్టర్ లక్ష్మణ్

ప్రదర్శను తిలకిస్తున్న ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో ప్రధానమంత్రి మోదీ కృషి అమోఘమని రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీనగర్‌లోని స్థానిక జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన తలపెట్టిన 'సేవా పఖ్వాడా అభియాన్ ఫోటో ఎగ్జిబిషన్' కార్యక్రమాన్ని డాక్టర్ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. ప్రపంచ దేశాలు మోదీచేస్తున్న అభివృద్ధి కార్ యక్రమాలను ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్, కవాడీగూడ డివిజన్ కార్పొరేటర్లు ఎ.పావనీ వినయ్‌కుమార్, రచనశ్రీ, బిజెపి నగర నాయకులు ఎ.వినయ్‌కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, బిజెపి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, బిజెపి నియోజవర్గం కన్వీనర్ రమేశ్‌రామ్, బిజె వైఎంపూర్వ రాష్ట్ర అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్, సి.కె.శంకర్, పాల్గొన్నారు.

రేపు బతుకమ్మ సంబరాలను

విజయవంతం చేయాలి

అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో పనులను పరిశీలిస్తున్న కావ్యా కిషన్‌రెడ్డి, గౌతంరావు

హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: కేంద్ర పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో అక్టోబరు 2వ తేదీన అంబర్‌పేటలోని మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగే బతుకమ్మ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి శుక్రవారం కిషన్‌రెడ్డి సతీమణి కావ్యాకిషన్‌రెడ్డి, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతమ్‌రావు తదితరులు సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబరు 2వ తేదీన ఈ మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగే బతుకమ్మ వేడుకల్లో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రకు ఈ బతుకమ్మ ఉత్సవాలు చిహ్నమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట కార్పొరేటర్ అమృత, జిల్లా అధికార ప్రతినిధి అజయ్‌కుమార్, నందుకుమార్, రమేష్‌యాదవ్, యష్యంత్, సంతోష్‌కుమార్, నాగభూషణం, చారి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ ఎస్సీ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి షీక్యాబ్స్ దోహదడతాయి

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

షీక్యాబ్స్ అందుకున్న మహిళలతో మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: నిరుద్యోగ ఎస్సి మహిళలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి షీక్యాబ్స్ వాహనాలను అందజేయడం జరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ విక్టోరియా మెమోరియల్ హోమ్‌లో జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన షీక్యాబ్స్ పంపిణీ కార్యక్రమానికి మంత్రి సబితా హాజరై జ్యోతి ప్రజలన చేసి షీక్యాబ్ మహిళలకు కార్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం రంగారెడ్డి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 23మంది దళిత మహిళలకు షీక్యాబ్స్ వాహనాలను అందజేశామన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచితవిద్యుత్ వంటి పథకాలను అందజేస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని గుర్తుచేశారు.

అవినీతికి అడ్డాగా జీహెచ్ఎంసీ

సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా

ధర్నాచౌక్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: టీఆర్ఎస్ పాలనలో జీహెచ్ఎంసీ అవినీతికి, ప్రజాదోపిడీకి అడ్డగా మారిందని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. శుక్రవారం దోమలగూడలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో విశ్వనగరంగా వెలుగొందిన హైదరాబాద్, ఎనిమదేళ్ల టీఆర్ఎస్ పాలనలో అవినీతికి నిలయంగా మారిందని విమర్శించారు. సామాన్యుడు ఆస్తిపన్ను కట్టకపోతే అపరాధ రుసుముతో వసూలుచేసే జీహెచ్ఎంసీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన పన్నుల విషయంలో, కేంద్ర ప్రభుత్వ సంస్థలు చెల్లించాల్సిన పన్నుల విషయంలో మౌనం వహిస్తోందని ధ్వజమెత్తారు. మున్సిపల్ శాఖామాత్యులు కేవలం ప్రారంభోత్సవాలపై తప్ప ప్రజాసమస్యలు, పారిశుద్ధ్యనిర్వహణపై దృష్టి పెట్టటంలేదని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ ద్వారా పన్నుల భారం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కేంద్రం 14,15 ఆర్థిక కమీషన్ ద్వారా జీహెచ్ఎంసీకి విడుదల చేసిన నిధులను మంత్రి కేటీఆర్, ఛీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్, ప్రిన్స్పల్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌లు నిబంధనలకు విరుద్ధంగా దారి మళ్లిస్తూ ఉంటే బీజేపీ కార్పోరేటర్లు మౌనం వహిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం ఇచ్చే నిధులు వేలకోట్ల రూపాయల దుర్వినియోగం పై సీబీఐ విచారణ జరిపించాలని, జీహెచ్ఎంసీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల కిషోర్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు నగేష్, అంజాద్ అలీఖాన్ పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా డా.సుక్కా డానియేల్

సైఫాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: నేషనల్ హూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా డా.సుక్కా డానియేల్ నియమితులైనారు. ఈ మేరకు శుక్రవారం న్యూఢిల్లీలో కమిషన్ జాతీయ అధ్యక్షుడు డా.మహెతబ్‌రాయ్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాయ్ మాట్లాడుతూ గతంలో కమిషన్‌కు తెలంగాణ రాష్ట్రంలో సుక్కా డానియేల్ వైస్-ఛైర్మన్‌గా, ఛైర్మన్‌గా విశేషమైన సేవలు అందించారని ఆయన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్రానికి అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని చెప్పారు. సుక్కా డానియేల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కమిషన్‌లో బాధ్యతలు నిర్వహిస్తూ కమిషన్ పటిష్టత కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని, తన సేవలను గుర్తించి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా కృషి చేస్తానని, రాష్ట్రంలోని 33 జిల్లాలకు కమిటిలు వేస్తానని, మానవ హక్కులు ఉల్లంఘన జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. మానవ హక్కులను కాపాడటంలోనూ, పేద ప్రజలకు సామాజిక న్యాయం అందించడానికి తాను ముందుంటానని ఆయన స్పష్టం చేశారు.

డిగ్రీ మహిళా కళాశాలలో బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ సంబరాలను ప్రారంభిస్తున్న మహిళాడిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్.కె.నరేశ్, ప్రిన్సిపాల్

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : విద్యార్థినుల కేరింతలు.. తెలంగాణ సంప్రదాయ బతుకమ్మ సంబరాలతో ఆ ప్రాంగాణం అంత కలకలలాడింది. చింతల్ శ్రీసాయికాలనీలో గల వనితా మహిళా డిగ్రీకళాశాల విద్యార్థినులు నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. కలర్‌ఫుల్ కొత్తబట్టలతో విద్యార్థిలు ఆరెస్ట్రా తో కూడిన బతుకమ్మ ఆట,పాటలు, కోలాటాలతో పాటు సంప్రదాయంగా చప్పట్లతో బతుకమ్మ వేడుకలకు శ్రీకారం చుట్టారు. వనిత మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్. కె.నరేశ్ ఈ ఉత్సవాలను ప్రారంభించి వేడుకలను స్వయంగాపరిశీలించి తిలకించారు. వివిధ బతుకమ్మ పాటలకు విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయినులు, వనితా డిగ్రీ మహిళా కళాశాల డైరెక్టర్ కె.లావణ్య నరేశ్, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రాజయ్య, ఆకాడమిక్ డైరెక్టర్ మౌనిక, కె.సంధ్యారాణిలు సైతం ఉత్సవాలలో ఉత్సాహంగాపాల్గొని విద్యార్థినిల్లో ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంగా కళాశాల కరసాపండెంట్ డాక్టర్. కె.నరేశ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ వేడుకల నిర్వాహణను తమ కళాశాలలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రేపు కోకాపేట్‌లో బసవేశ్వర భవనంకు శంకుస్థాపన

పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి బి.బి.పాటిల్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న బిబిపాటిల్, శుభప్రద్‌పాటిల్, హనుమంతు

హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త: రేపు కోకాపేట్‌లో "బసవేశ్వర ఆత్మగౌరవ భవనం" శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బి.బి.పాటిల్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి కమీషన్ సభ్యులు శుభప్రద్ పాటిల్, బసవేశ్వర భవన్ సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగే భూమిపూజ కార్యక్రమానికి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. అలాగే స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు హోంమంత్రి మహమూద్‌అలీ, సబితాఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తలసాని, వేముల ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి తదతరులు హాజరువుతారన్నారు. ఈసందర్భంగా బసవభవన్ నిర్మాణానికి 10కోట్లు కేటాయించినందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ అధ్యక్షులు బడేకాని హనుమంతు, డిసిఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ప్రతినిధులు జంగమేశ్వర్, బాపుపాటిల్, సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

నృత్యం భారతీయ సంస్కృతికి ప్రతీకలు

తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణంకృష్ణమోహన్‌రావు

ప్రసంగిస్తున్న బీసీకమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

చిక్కడపల్లి సెప్టెంబరు 30 ప్రభాతవార్త: శివశక్తి ఆర్ట్స్ అకాడమి అధినేత, ప్రముఖ నాట్యాచార్యులు జిఎస్.వాసు ఆధ్వర్యంలో బతుకమ్మ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీకమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు హాజరై సాంప్రదాయ నాట్యగురువులు కూచిపూడి నుంచి వి.రాధికా శ్రీనివాస్, నాగమల్లీశ్వరి, మునపల్లె మహతి(బెంగుళూరు), భరతనాట్యం నుంచి వి.మాధవి పవన్‌కుమార్, కె.వెంకట్(వైజాగ్)లకు అందించి గౌరవించారు. ప్రత్యేక అతిథులుగా తెలుగు విశ్వవిద్యాలయం సంగీత విభాగాధికారిణి డాక్టర్ రాధా సారంగపాణి, వర్సిటీ నృత్యవిభాగాధికారిణి డాక్టర్ వనజ ఉదయ్, విశ్రాంత జడ్జ్ బూర్గుల మధుసూదన్, ప్రఖ్యాత కూచిపూడి నాట్యగురువు డాక్టర్ పసుమర్తి శేణుబాబు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, ప్రఖ్యాత కూచిపూడి నాట్యగురువు వోలేటి రంగమణి తదితరులు

చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్టు

వనస్థలిపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటుపడి చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను మీర్‌పేట పోలీసులు అరెస్టు చేసి వారి వద్దనుండి 2.5 లక్షల విలువగల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వనస్థలిపురం ఎసిపి కార్యాలయంలో ఎసిపి పురుషోత్తంరెడ్డి శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. హయత్‌నగర్ మండలం, ఇంజాపూర్, తిరుమలనగర్‌లో నివాసముండే పులిపాటి కిరణ్ (38) మెడికల్ షాపులో పని చేస్తుంటాడు. హస్తినాపురంలో నివాసముండే సిద్దమోని నరేందర్ (20) డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. వీరిద్దరూ మిత్రులు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఈ క్రమంలో మీర్‌పేట పరిదిలోఓని రాజ్యలక్ష్మినగర్‌లో నివాసముండే కడారి నర్సమ్మ (45) ఈ నెల 26వ తేదీన ఇంటినుండి నడుచుకుంటూ గ్రైండింగ్ షాపుకు వెళుతుండగా ద్విచక్ర వాహనంపై వచ్చి ఇద్దరు వ్యక్తులలో ఒకరు బండి దిగి నడుచుకుంటూ నర్సమ్మ వెనుకనుండి వచ్చి ఆమె మెడలోని 30 గ్రాముల బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. నర్సమ్మ ఫిర్యాదుమేరకు మీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులకోసం గాలిస్తుండగా అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. నిందితులను విచారించగా తాము చేసిన తప్పును ఒప్పుకున్నారు. నిందితులనుండి 30 గ్రాముల బంగారం, ఒక చైన్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో మీర్‌పేట సిఐ మహేందర్‌రెడ్డి, డిఐ రామకృష్ణ, ఎస్ఐలు రాజేష్, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సభను విజయవంతం చేయాలి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : గాంధీఆస్పత్రి వద్ద అక్టోబర్ రెండున గాంధీవిగ్రహం ఆవిష్కరించడంతో పాటు జరిగే సభను విజయవంతం చేయడం కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టీఆర్ఎస్ పద్మా రావునగర్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ అన్నారు.

అమ్మవారి ఆలయాల్లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

మహాలక్ష్మిదేవి అలంకారంతో అమ్మవారు దర్శనం

చిక్కడపల్లి.. ఆర్టీసిక్రాస్‌రోడ్స్ శ్రీలక్ష్మీ గణపతి దేవాలయంలో ఆవరణలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం పునరుద్ధరణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరుగు తున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న అనంతరం ప్రత్యేక అలంకారాలతో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయం అర్చకులు కాశీలనాథ్ శర్మ, జగన్మోహ నాచార్యులు, రామాచార్యులు, బుచ్చమాచా ర్యులు, గోపాలాచార్యులు, భవనాచార్యులు, ఆలయం సిబ్బంది రాజు, రాజన్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి దేవాలయంలో గాయత్రిదేవి అలంకారంతో అమ్మవారు

చిక్కడపల్లి.. వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో వేం చేసి ఉన్న శ్రీభువనేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవ రాత్రోత్సవాల ను పురస్కరించుకుని అమ్మవారు శుక్రవారం మహాలక్ష్మిదేవి అలంకారంతో దర్శనమిచ్చారు. ఆలయం పునర్‌నిర్మాణ కమటీ చైర్మన్ మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక అర్చనాది కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముందు కల్యాణమండపంలో కలశ స్థాపన, అఖండదీపారాధన కార్యక్రమాన్ని వేదపండితులు బుగ్గా లక్ష్మి పతి శర్మ, కందాళ వెంకటాద్రి, ఆచారిల వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. మహిళా భక్తబృందం ఆధ్వర్యంలో లలిత సహస్రనామ పారాయణాలను నిర్వహించారు.

మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పేవి పండుగలు : మంత్రి తలసాని

బేగంపేట.. మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పేవి పండు గలు అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య,పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం బేగంపేట పరిధిలోని శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి ఆలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ చెక్కల సుభాష్ ముదిరాజ్ ఈ ఓ వంగా అంబుజ లు మంత్రిని ఆలయంలోనికి తోడ్కొని వెళ్లి రాజ రాజేశ్వరీ అలంకారంలో ఉన్న అమ్మ వారికి పూజలు నిర్వహింపజేసారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కార్పోరేటర్ మహేశ్వరి, మాజీ కార్పోరేటర్ ఉప్పల తరుణి ఉన్నారు.

అర్ధనారీశ్వరీ దేవి అలంకారంలో అమ్మవారు.. దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బేగంపేట మయూరిమార్గ్‌లోని శ్రీమహాలక్ష్మి నల్లపోచమ్మ దేవాలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్ర వారం అర్ధనారీశ్వరీదేవి అలంకారంలో ఉన్న అమ్మ వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ గౌరపల్లి లక్ష్మణ్,వైస్ ఛైర్మన్ గౌరపల్లి రమేష్‌లు మంత్రికి స్వాగతం పలికి పూజలు నిర్వహింపజేసారు. ఈ పూజలో మంత్రి వెంట బేగంపేట కార్పోరేటర్ మహేశ్వరి ఉన్నారు.

శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని

బోయిన్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో పూజలు చేస్తున్న మహేశ్వర్‌రెడ్డి తదితరులు

మారేడ్‌పల్లిలో అన్నదానం చేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అమ్మవారిని దర్శించుకుంటున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

అమ్మవారి మండపంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ

అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మేయర్ బండకార్తికరెడ్డి

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : మహేశ్వర్‌రెడ్డి

కంటోన్మెంట్.. మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని బోయిన్‌పల్లిలోని కంటోన్మెంట్ బోర్డు సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ఆయుధ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు సిబ్బంది గణేష్, మహేష్, శేఖర్, అంజి, జ్ఞానే శ్వర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

అన్నదానం చేసిన కొంతం దీపిక.. దేవీ నవరాత్రి మహోత్సవాలను పురస్కరిం చుకొని శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లి 2బిహెచ్‌కేలో నిర్వహించిన పూజల్లో పాల్గొని పేదలకు అన్నదాన కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రతినిధులు రమణి, లావణ్య, బిజెపి నాయకులు రాజ్‌గోపాల్, సంజ య్, మధన్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయంలో పూజలు చేస్తున్న జంపన ప్రతాప్

కంటోన్మెంట్.. దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని కం టోన్మెంట్ 1వ వార్డు సంజీవయ్యనగర్, బాపూజీ నగర్, చిన్నతోకట్ట ప్రాంతాల్లో ప్రతిష్టించిన అమ్మవారి దేవాలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధులు నర్సింహ్మ, ప్రేమ్, అజిత్ కళ్యాణ్, కొమురయ్య,నరేదర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో అమ్మవారిని దర్శించుకున్న నిజాంపేట మేయర్

నిజాంపేట్.. దేవి శరన్నవారత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి శుక్రవారం కూకట్‌పల్లి శివాలయంలో శ్రీ లలితా దేవి అలంకరణలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, తెలంగాణ ప్రజలు సుఖ: సంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కనకదుర్గదేవి

నిజాంపేట్.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఐదవ రోజు మూల విరాట్ అమ్మవారిని స్కందమాత, ఉత్సవ విగ్రహాన్నిలక్ష్మీ అమ్మవారుగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజ కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తకొలన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడు తుందని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఎంఎన్‌రెడ్డినగర్‌లో సామూహిక కుంకుమార్చన

పేట్‌బషీరాబాద్.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి ఎంఎన్‌రెడ్డినగర్ ఫేజ్1లో శుక్రవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి మండపంలో సామూహిక కుంకుమార్చన నిర్వహిం చారు. ఈ కుంకుమార్చనలో సుమారు 120 మంది మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజని, ఉమారాణి, నిర్మల, భాగ్యలక్ష్మీ, అనిత, శ్రీవల్లి, పల్లవి, సత్యవతి, లక్ష్మీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సేవా భయ్యా సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

సంజీవరెడ్డి నగర్.. సేవా భయ్యా సేవా సంఘం నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నా రు. పి.చరణ్‌సింగ్, రాజేష్ జాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 26వ సంవత్సరం దేవి శరన్నవరాత్రిలో అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి పూజల లో పాల్గొన్న బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ, రాంగోపాల్‌పేట డివిజన్ కార్పోరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్‌లు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజ్‌కుమార్‌జాదవ్, నవీన్‌సింగ్, రాథోడ్, కిరణ్‌కుమార్‌రాథోడ్, అరుణ్‌సింగ్‌జాదవ్, జతిన్ పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న మాజీ మేయర్ బండ కార్తికరెడ్డి

తార్నాక.. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లాలాపేట్ ప్రధాన రోడ్డులో మాతాకా బండారా పేరుతో ఏర్పాటు చేసిన అమ్మవారిని మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఇక్కడ నిర్వాహకులు అమ్మవారిని ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. అమ్మదీవెనలతో ప్రజలందరు సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునిల్ రాజ్ జైస్వాల్, రోమిత్ రాజ్ జైస్వాల్, స్థానికులు వంజరి ముత్తయ్య, కిరణ్‌గౌడ్, బండ శివారెడ్డితో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

న్యూరల్‌హాక్ సీజన్ 6 హ్యాకథాన్ విజేతలను ప్రకటించిన వర్చుసా

వేగంగా మారుతున్న టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి: సుందరరాజన్ నారాయణన్

గచ్చిబౌలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : రోజురోజుకు మారుతున్న టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకుంటేనే జీవితంలో ముందడుగు వేస్తారని వర్చుసా సాఫ్ట్‌వేర్ సంస్థ గ్లోబల్ హెచ్‌ఆర్ హెడ్, సీనియర్ వైస్‌ప్రసిడెంట్ సుందరరాజన్ నారాయణన్ అన్నారు. గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని వర్చుసా సాఫ్ట్‌వేర్ సంస్థలో వార్షిక ఇంజనీరింగ్ అకడమియా కనెక్ట్ ప్రోగ్రాం హెడ్‌సార్ట్‌లో భాగంగా 6వ విడత న్యూరల్ హాక్, అంతర్జాతీయ హ్యాకథాన్‌ను నిర్వహించారు. భారత్‌తో పాటు నేపాల్, శ్రీలంక, ఉత్తర అమెరికా తదితర దేశాలకు చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొనగా, సీజన్ 6 విజేతలను శుక్రవారం ఎంపిక చేశారు. జాదవ్‌పూర్ యూనివర్సిటీకి చెందిన రైనక్ అగర్వాల్, ప్రణ్వీర్‌సింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన రాశీపాండే, మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్‌కు చెందిన రీతికా కాకాని, సిద్దార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన భార్గవ్ రాయుడు, ఆర్ఎంకె గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన సగయ బ్రిట్టోలు విజేతలుగా నిలిచారు. విజేతలకు నగదు బహుమతితో పాటు వర్చుసాలోని ప్రముఖులతో కలిసి పనిచేసే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వర్చుసా గ్లోబల్ హెచ్‌ఆర్ హెడ్, సీనియర్ వైస్‌ప్రసిడెంట్ సుందరరాజన్ నారాయణన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక ఆలోచనలను వెలికితీయడంతో పాటు నైపుణ్యాలను పెంచుకునేందుకు హ్యాకథాన్‌ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా విచ్చేసే పోటీదారులతో పోటీపడి ఇంజనీరింగ్ విద్యార్థులు తమ ఆలోచనలను పంచుకునే అవకాశం ఉంటుందన్నారు. న్యూరల్‌హాక్ సీజన్ 6కు అత్యధికంగా 1.10లక్షల రిజిస్ట్రేషన్లు వచ్చాయన్నారు. టెక్నాలజీ ల్యాండ్‌స్కేప్‌ను, టెక్నాలజీలో మారుతున్న దోరణులకు అనుగుణంగా విద్యార్థులు తమను తాము మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్చుసా ఉన్నతాధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

అక్టోబరు 2 న జగదాంబ మందిరం వద్ద మెగా హెల్త్ క్యాంప్

చార్మినార్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని అక్టోబరు నెల 2వ తేదీన పాతబస్తీ సుల్తాన్‌షాహిలోని శ్రీ జగదాంబ దేవాలయం వద్ద మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించనున్నట్లు శ్రీ జగదాంబ దేవాలయం కమిటి చైర్మన్ రాకేష్ తివారీ తెలిపారు.డాక్టర్ సత్యప్రకాష్ పర్యవేక్షణలో ఆదివారం ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని, చెవు, ముక్కు, గొంతు, కళ్లు, పలు రకాల జబ్బులకు డాక్టర్లు వైద్య పరీక్షలు జరిపి మందులు అంద జేయనున్నారని ఆయన తెలియజేశారు.

షుగర్,బిపి. ఈసిజి, డయాబె టిక్ పరీక్షలు కూడ ఉచితంగా నిర్వహిస్తున్నామని,గైనకాలజిస్ట్, జనర ల్ ఫిజీషియన్‌తో పాటు కంటి,ముక్కు,గొంతు డాక్టర్లు వైద్య శిబిరంలో పాల్గొంటున్నారని ఈ అవకాశాన్ని పాతబస్తీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాకేష్ తివారీ కోరారు.

వీధులను పరిశుభ్రంగా తయారు చేయాలి

కార్పొరేటర్ సామలహేమ

అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, సెప్

ప్రజలు సుభిక్షంగా జీవించాలి : మంత్రి తలసాని


శివాజీ నగర్ పెరుమాల్ దేవాలయంలో పూజలు చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మోండా డివిజన్ శివాజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర పెరుమాల్ దేవాలయంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ పల్లెల్లో పుట్టిన బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఇలాంటి బతుకమ్మ వేడుకలు విదేశాలలో జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వై.నర్సా రెడ్డి, ఈఓ సత్యమూర్తి, మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకులరూప హరిక్రిష్ణ, ఆలయ ధర్మకర్తలు రాయి వెంకటేశ్, నరేశ్, అజయ్ యాదవ్, మురళీ యాదవ్, తేజ్‌పాల్, రెజిమెంటల్ బజార్‌కు చెందిన సీనియర్ నాయకులు అల్లాడి గౌరి శంకర్, టిఆర్ఎస్ నాయకులు ఆకుల హరిక్రిష్ణ, స్కైలాబ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రతిష్టను ఇనుమడింపజేసే బతుకమ్మ

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ వి.మమత

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన బతుకమ్మ ఉత్సవాలలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ వంకాయల మమత, కుత్బుల్లాపూర్, గాజులరామారం ఉపకమిషనర్లు మంగతాయారు, ప్రశాంతి

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : తెలంగాణ ప్రతిష్టను ఇనుమడింపజేసే బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని గ్రేటర్ హైదరా బాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ వి.మమత అన్నారు. శుక్ర వారం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్లలో ఉమ్మడిగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆమె శుక్రవారం ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళాపొదుపు సంఘాల మహిళలు, సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబరాలలో ఆడిపాడారు. ఈ సందర్భంగా పలు బతుకమ్మ పాటల కు అందరితో కలిసి స్టెప్పులేసిన జోనల్ కమిషనర్ మమత బతుకమ్మ ప్రత్యేకతను మహిళలకు వివరించారు. జంట సర్కిళ్ల నుండి పెద్దఎత్తున పొదుపు సంఘాలు, మహిళా సమాఖ్య నాయకులు, ఆయా కాలనీల నుండి వచ్చిన మహిళలు ఈ బతుకమ్మ వేడుకలలో పాల్గొని ఆడిపాడారు. గాజులరామారం డిప్యూటీ ఇంటనీరు శిరీష, రూపాదేవిలు, గాజులరామారం డిప్యూటీ ఇంజనీరు పాపమ్మ, సర్కిల్ ప్రాజెక్టు అధికారి హరిప్రియ, సానిటరీ జవాను యాదమ్మ, ఆన్ని విభాగాల మహిళా ఉద్యోగులు పెద్దఎత్తున బతుకమ్మ సంబరాలతో పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే మాగంటి

ఎస్సీఆర్ హిల్స్‌లో ఆసరా పింఛన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్, 30, ప్రభాతవార్త : దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేస్తున్నారని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అన్నారు. శుక్రవారం రహమత్‌నగర్ ఎస్సీ ఆర్‌హిల్స్‌లో ఆసరా పింఛన్ల కార్డులను స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్నాక రాష్ట్రంలోని ప్రజలందరికి ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల బస్తీల కాలనీలకు చెందిన దాదాపు 19వేల మంది లబ్దిదారులకు పింఛన్లతో పాటు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలంతా ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌కు, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మన్సూర్, ప్రధాన కార్యదర్శులు సుబ్బరాజు, సింగారి శ్రీనివాస్, నాగరాజు, షరీఫ్, చోటు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు.. ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

భక్తులకు అన్నం వడ్డిస్తున్న లంబు శ్రీను

తార్నాక, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: మల్లాపూర్‌లోని నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. టీపీసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ లంబు శ్రీను, నాయకులు నవీన్‌ల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు గత 25 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. కార్పోరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, మందముల పరమేశ్వర్‌రెడ్డి, నాయకులు బండారి లక్ష్మారెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేవూరి ఉషశ్రీ ఆధ్వర్యంలో వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ సంఘసేవకులు, సామాజిక వేత్త చేవూరి సుదర్శన్, అరుణలు మాట్లాడుతూ వృద్ధాశ్రమాల్లో అన్నదానం, అనాద పిల్లలకు దుస్తుల పంపిణీ చేయడంతో పాటు ముఖ్యమైన ప్రతి పండుగలకు అన్నదాన కార్యక్రమాను నిర్విరామంగా చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవూరి కుటుంబ సభ్యులు బంగార్రాజు, మణికంఠ, పద్మశ్రీ, పెదపాటి అర్జున్, హైరాతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, మల్లాపూర్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యలకు మీడియా కవరేజీ రావడం లేదు

జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

సెమినార్‌కు హాజరైన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్ పద్మజాషా

హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త: మీడియా కథనాల్లో విశ్వసనీయత సన్నగిల్లుతుందని, రైతుల ఆత్మహత్యల వంటి ప్రధాన వార్తలకు మీడియా సరైన కవరేజీ లేకుండా పోయిందన్నారు. వాస్తవాలు రాయాలన్న, తపన జర్నలిస్టుల్లో కనిపిస్తున్నా.. యాజమాన్యాల్లో మాత్రం ఆచిత్తశుద్ధి లోపిస్తుందని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సరళీకృత నవీన ఆర్థిక వ్యవస్థలో నైతిక విలువలకు స్థానం లేకుండా పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ)పదవ జాతీయ మహాసభల నేపథ్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఐజేయూ అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా –నైతిక ప్రమాణాలు "అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నైతిక విలువలు –పాత్రికేయ వృత్తిని ఒకదానితో ఒకటి పొసగని పరిస్థితి ఏర్పడిందన్నారు. వార్తలు, కథనాల ద్వారా పాలకులను మెప్పించడమే తమ బాధ్యత అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం శాఖా మాజీ అధిపతి పద్మజషా మాట్లాడుతూ మీడియా నైతిక విలువల ఉల్లంఘన సర్వసాధారణమై పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సనత్‌నగర్‌లో వ్యక్తి హత్య

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త క్యాటరింగ్ ఉద్యోగిని కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని అమరావతికి చెందిన ఎం.నీలేష్ (34) తన స్నేహితులతో కలిసి ఫతేనగర్‌లో నివాసం ఉంటున్నాడు. కొన్ని రోజుల క్రితం నీలేష్ తన స్నేహితుడు మహేష్ నుండి 16వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. నీలేష్ మహేష్‌కు అప్పు తిరిగి ఇవ్వలేదు. కాగా ఈ నెల బుధవారం రాత్రి తన అప్పు తీర్చాలని మహేష్ నీలేష్‌ని కోరాడు. వారి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సమయంలో మహేష్ అతని స్నేహితుడు రావుసాహెబ్‌తో కలిసి నీలేష్‌ను కత్తితో పొడిచాడు. వెంటనే స్థానికులు గమనించి గాంధీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు సనత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దేశంలో మానవ హక్కుల చట్ట బద్ధతకు గాంధీ, వినోబా భవే కారణం

సభలో ప్రసంగిస్తున్న జస్టిస్ బి.చంద్రయ్య

సైఫాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: జీవించే హక్కు పొందడానికి, అన్యాయాలను తొలగించడానికి మానవ హక్కులు అవసరమని, దేశంలో మానవ హక్కుల చట్టబద్ధతకు మహాత్మాగాంధీ, ఆచార్య వినోబా భవే, డా.బి.ఆర్. అంబేద్కర్‌యే కారణమని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ బి.చంద్రయ్య చెప్పారు. శుక్రవారం గాంధీభవన్ ప్రాంగణంలో తెలంగాణ సర్వోదయ మండలి నూతన కార్యాలయం ప్రారంభోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మానవుడిగా జన్మించిన కారణంగా పొందవలసిన ప్రాథమిక హక్కులను, మానవ హక్కులని అంటా రని ఆయన తెలిపారు. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు ఆచార్య వినోబా భవే అనుచరుడు డా.అవరయ్య, అఖిల భారత సర్వ సేవా సంఘ్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చందన్‌పాల్, గోరఖ్‌చంద్ర మహాపాత్ర, సేవాగ్రాం మేనేజింగ్ ట్రస్టీ షేక్ హుస్సేన్ గౌరవ అతిథులుగా పాల్గొనగా సర్వోదయ మండలి రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘసంస్కర్త, డా.మోటూరి కృష్ణప్రసాద్, డా.చంద్రకాంత్, చందునాయక్, ప్రముఖ న్యాయవాది సంజయ్‌కుమార్ సక్సెసేనా, సామాజిక కార్యకర్త జుబైర్‌లు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సభకు తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.శంకర్‌నాయక్ అధ్యక్షత వహించారు. జస్టిస్ బి.చంద్రయ్య మాట్లాడుతూ భూమిలేని పేదలకు భూపంపిణి కోసం పేదల జీవితాలను మెరుగుపరచడానికి మహాత్మాగాంధీ ముఖ్యఅనుచరుడు ఆచార్య వినోబాభవే అహింసా మార్గంలో భూదాన ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్రంలో భూదాన్ పోచంపల్లిలో ప్రారంభించి భూస్వాములను ఒప్పించి భూమిని సేకరించి వేలాది ఎకరాల భూమిని పంపిణి చేయడం జరిగిందని వివరించారు.

కార్వాన్ అభివృద్ధి మజ్లిస్‌తోనే సాధ్యం: ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

రూ.12 కోట్ల 37 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

కార్వాన్‌లో పర్యటిస్తున్న ఎంపీ అసదుద్దీన్, ఎమ్మెల్యే కౌసర్

మెహిదీపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధికి మజ్లిస్ పార్టీ కట్టుబడి ఉందని, నియోజవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఘనత మజ్లిస్ పార్టీకే దక్కుతుందని ఆపార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకెళ్లాలని ఆదేశించారు. శుక్రవారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌తో కలిసి నియోజకవర్గంలోని పలుప్రాంతాలల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవడంతో పాటు రూ.12 కోట్ల 37 లక్షల నిధులతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేసి మాట్లాడారు. కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అత్యధికంగా నిధులను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్వాన్ జమామసీద్ ప్రాంగణంలో మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రూ.8 కోట్ల 75 లక్షల నిధులతో మైనార్టీ జూనియర్ కళాశాల, బాలుర వసతి గృహంను, గోల్కొండలో రూ.60 లక్షల నిధులతో నూతన లైబ్రరీ, ఉర్దూగర్ శాదీఖానా, యేరియా ఆసుపత్రిలోని ప్రాగణంలో రూ.1 కోటి 32 లక్షల నిధులతో ఆర్.ఎం.ఓ భవనం, టీ.బీ బ్లాక్, కతోరాహౌస్‌లో రూ. 1 కోటి 70 లక్షల నిధులతో బాక్స్‌టైప్ డ్రైనేజీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానిక ప్రజలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహ్మద్ నసీదుద్దీన్, వజీ ఉజ్జమా సిద్దిఖీ, హరాన్‌ఫరాన్, మహ్మద్ బద్రుదుద్దీన్, స్వామి యాదవ్ స్థానిక మజ్లిస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వి.ఎస్.బోస్

సైఫాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం శ్రమశక్తిపై ఆధారపడి జీవిస్తున్నవారి పక్షాన లేదని, శ్రమను దోచుకునేవారి పక్షాన ఉందని ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. కార్మిక, పేద ప్రజల వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మిక లోకం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశం శుక్రవారం ఎఐటియుసి భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.ఎస్.బోస్ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక సంపదను పెంచేందుకు ఆర్థిక విధానాల రూపకల్పన చేయకుండా కార్పోరేట్ వర్గాలకు అనుకూలమైన ఆర్థిక విధానాలను కేంద్రం అమలు చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. కార్పోరేట్ వర్గాలకు మోదీ ప్రభుత్వం మోకరిల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని పాలకులు నిర్లక్ష్య దోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నవంబరులో యాదగిరిగుట్టలో జరుగుతున్న ఎఐటియుసి మహాసభలు, అలాగే రాజమండ్రిలో నవంబరు 26,27, 28 తేదీలలో జరిగే ఎఐసిబిసిడబ్ల్యూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐటియుసి సినీయర్ నాయకుడు ఉజ్జిని రత్నాకర్‌రావు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు ఫించన్ పత్రాలు

పింఛన్ మంజూరు పత్రాలను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తదితరులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని 5 డివిజన్‌లలో దాదాపు ఐదున్నర వేలమందికి పైగా ఆసరా పింఛన్‌లు మంజూరయ్యాయని, వారందరికి గుర్తింపు కార్డులను అందించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని నామాలగుండు, అన్ననగర్, భవానినగర్, కిందిబస్తీ, చిలకలగూడ తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్, సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ, అధికారులతో పాటు లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి మంజూరు సత్రాలను అందజేశారు. ఈ కార్యాక్రమంలో నేతలు కిషోర్‌కుమార్ గౌడ్, రామేశ్వర్‌గౌడ్, కుమార్, నవీన్ ఇతర నేతలు పాల్గొన్నారు.

కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థినులు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంత సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు కూకట్‌పల్లిలోని సంఘమిత్ర పీజీ, డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సంఘమిత్ర కళాశాల ఆవరణలో వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థినులు కోలాటం, ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె.లావణ్య, కంరస్పాండెంట్ డాక్టర్ కొరడాల నరేష్, కళాశాల ఫంక్షనల్ డీన్ మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎన్ మీరావళి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడి మృతి

ధర్నాచౌక్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ జీవన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జీరా లో నివసించే బి.మల్లయ్య (70) రిక్షా నడిపేవాడు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో ఆర్‌పి రోడ్డులోని మహేంద్రా మోటార్స్ రోడ్డు దాటుతుండగా సికింద్రాబాద్ నుండి వస్తున్న గుర్తు తెలియని ద్విచక్రవాహనం బలంగా ఢీకొట్టి వెళ్లిపోయింది. మల్లయ్య తలకి బలంగా గాయం కావటంతో అక్కడికక్కడే మృతి చెందటంతో, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మల్లయ్య కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా ద్విచక్ర వాహనదారుడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశామని ఎస్ఐ తెలిపారు.

జైస్వాల్‌గార్డెన్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని జైస్వాల్ గార్డెన్‌లో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈకార్యక్రమంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌లు ముఖ్యఅతిథిలుగా హాజరై బతుకమ్మ, దాండియా ఆడారు. అనంతరం నిర్వాహకులు మెమోంటో అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు రమేష్ గౌడ్, ప్రసన్న, అంజనేయులు, రామాగౌడ్, వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్, యాదవరెడ్డి, నరేష్, స్వామిగౌడ్, వెంకటాచారి, తదతరులు పాల్గొఆన్నరు.

పేద విద్యార్థులకు సహకారం

కంటోన్మెంట్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్, పాఠశాలల్లో చదవుతున్న పేద విద్యార్థులను హక్కున చేర్చుకొని వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని వెంకటాపూర్‌కు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త పట్టాభి తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలకు పద్మశాలి కళ్యా మండపంలో నిర్వహించిన ప్రెషర్స్‌డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

అర్హులందరికి ఫించన్లు: శివారెడ్డి

కోకాపేట్‌లో లబ్దిదారులకు పెంచన్ కార్డులను అందజేస్తున్న కౌన్సిలర్లు శివారెడ్డి, విజయ్‌బాబు

నార్సింగి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : కోకాపేట్‌లో అర్హులైన ప్రతీ ఒక్కరికి పించన్లు అందజేస్తామని కౌన్సిలర్లు గంగిడి శివారెడ్డి, విజయ్‌బాబులు పేర్కొన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట్‌లో పలువురు లబ్దిదారులకు ఆసరా పించన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 57.ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ వృద్ధాప్య పించన్‌కు దరఖాస్తు చేసుకోవాలని, అందరికి పించన్లు వచ్చేలా మావంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. పించన్లు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని తెలిపారు. వృద్ధాప్య పించన్ల ద్వారా సీఎం కేసీఆర్ పెద్ద కొడుకుగా మారాడన్నారు. వృద్ధులు ఈ పించన్ డబ్బులతో తమ అవసరాలన్నింటిని తీర్చుకుంటున్నారని, చీటికి మాటికి బిడ్డల వద్ద చేయి చాచి అడిగే బాధ తప్పిందని వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీఠ వేశారని, అన్ని పథకాలు సమర్థవంతంగా అమలు చేశారన్నారు.

కన్నుల పండువగా దేవీ శరన్నవరాత్రి వేడుకలు

కిష్మత్‌పూర్‌లో అమ్మవారికి చేసిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్

నార్సింగి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. మండలంలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్, కోకాపేట్, గండిపేట్, నార్సింగి, మణికొండ, పుప్పాలగూడ, నెక్‌నాంపూర్, పీరంచెరువు, హైదర్షాకోట్, బండ్లగూడ, కిష్మత్‌పూర్ గ్రామాలలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి భక్తి,శ్రద్ధల మధ్య దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నారు. ఆయా గ్రామాలలో కార్పోరేటర్లు, పుర ప్రముఖులు ఈ ఉత్సవాలలో పాల్గొని పరవశిస్తున్నారు. పలు అమ్మవారి మండపాల వద్ద పెద్ద ఎత్తున మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు.

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్ తదితరులు

వార్త CLASSIFIEDS వార్త
VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SAFDAR ALI, R/o.H.No.9-8-109/A/4, Saleh Nagar, Golconda, Hyd, T.S. Changed My Name as MOHAMMED SAFDAR AL.

(Ro.No.2745333)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
సికింద్రాబాద్ జోన్, 'ఇ'ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
GHMC

సంక్షిప్త నిట్ నం.37/SE(M)/ సికింద్రాబాద్ జోన్/GHMC/2022-23/747, తేదీ: 30.09.2022. వ.నెం.1. పనుల సంఖ్య: 21 పనులు. అంచనా విలువ (రూ.లక్షలలో): 2115.83. బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ/ముగింపు తేదీ మరియు సమయం: తేదీ: 01.10.2022న మ.1.00గం.లు. 10.10.2022న మ.1.00గం.లు. అధికారి పేరు మరియు చిరునామా: SE, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్ నెం. 9989930374. మరిన్ని వివరములను https://www.tender.telangana.gov.in పై చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, GHMC.
DIPR.No.7456-PP/CL/Advt/1/2022-23 తేదీ: 30.09.2022

IN THE COURT OF THE HON'BLE V ADDL. JUNIOR CIVIL JUDGE R.R.DIST AT L.B.NAGAR
O.S.No. 314 of 2022
&
I.A.No. 34 of 2022
&
I.A.No. 35 of 2022
Between:
P. Mahendar S/o Krishna, Aged 50 years, Occ: Business, R/o Meerpet Village, Saroornagar Mandal, Ranga Reddy District. ...PLAINTIFF
AND
1) Mohammad Haneef S/o Mohammad Yousuf, Aged about 64 years, Occ: Business, R/o H.No.99/149, Munnapurawa, Kanpur Nagar, Uttar Pradesh-208001.
2) Omer Farooq Ahmed Khan S/o Late Jameel Ahmed Khan, Aged 38 years, Occ: Business, R/o. H.No.17-1-210/3/15/6/A, I.S. Sadan, Santoshnagar, Saidabad, Hyderabad-59.
**3) Asra

రంగారెడ్డి కబ్జాకు పాల్పడితే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి

సమావేశంలో పాల్గొన్న దళిత రైతులు

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన కొంతమంది టీఆర్ఎస్ నాయకులు బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత మేకం అంజయ్య, మాజీ ఎంపీటీసీ బచ్చిగళ్ల బాలమ్మ అన్నారు. గురువారం తొర్రూరులో టీఆర్ఎస్ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టించి, అన్నీ అబద్ధాలు చెప్పించారని, రాజీవ్ స్వగృహ లబ్దిదారుల విషయంలో దళితుల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దళితులకు భూములు దక్కేందుకు మల్‌రెడ్డి రంగారెడ్డి కృషి చేశారన్నారు. రంగారెడ్డి కబ్జాలకు పాల్పడితే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. రాజీవ్ స్వగృహ భూములను ప్రభుత్వం తీసుకునేక్రమంలో భూ బాధితులకు 500 గజాల స్థలం ఇవ్వాలని రంగారెడ్డి డిమాండ్ చేస్తే... ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి 300గజాలు ఇప్పించి చేతులు దులుపుకొన్నారన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న ప్రభుత్వం... 300 గజాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రైతులు దోమలపల్లి ఎట్టయ్య, మల్లెల బాబు, మల్లెల లింగమయ్య, దప్పు బాబు, తిప్పగళ్ల శ్రీశైలం, మల్లెల గిరి, రాచమల్లు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మంచిరెడ్డిని విమర్శించే హక్కు మల్‌రెడ్డి రంగారెడ్డికి లేదు

సమావేశంలో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని విమర్శించే అర్హత మల్‌రెడ్డి రంగారెడ్డికి లేదని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నోముల కృష్ణ అన్నారు. తుర్కయాంజల్ మున్సిపాలిటీలోని రాగన్నగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత ఊరి దళితులనే మోసం చేసిన మల్‌రెడ్డి రంగారెడ్డికి దళితుల అభ్యున్నతికి పాటుపడుతున్న కిషన్‌రెడ్డిపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కిషన్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ టిఆర్ఎస్ అధ్యక్షులు వేముల అమరేందర్‌రెడ్డి, కందాడ లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, విటల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅంబర్ మున్సిపాలిటీ వార్డుల అభివృద్ధి పనులకు 6.47 కోట్ల రూపాయల కేటాయింపు : స్వప్న

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ స్వప్న

హయత్‌నగర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్తః అన్ని వార్డులలో అభివృద్ధి పనులను పూర్తిచేసి ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తామని పెద్దఅంబర్‌పేటమున్సిపాలిటీ చైర్‌పర్సన్ చెవుల స్వప్న అన్నారు. తట్టిఅన్నారం వార్డు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో సభ్యులు సమస్యలపై చర్చించారు. కుంట్లూర్ సబ్‌సెంటర్‌ను బసీ్తదవాఖానాగా మార్చటంతో పాటు పట్టణ పరిధిలో కోతుల బెడదను నివారించేందుకు అవసరమైన నిధులను ఖర్చుచేయుటకు తీర్మాణం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో సీసీరోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులు చేపట్టడానికి 6.47 కోట్ల రూపాయలను కేటాయిస్తూ 12 అజెండా అంశాలపై తీర్మాణాలను ఆమోదించారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్‌సభ్యులు పాల్గొన్నారు.

పండుగలు సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి : చలమారెడ్డి

బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్న విద్యార్థులు

మలక్‌పేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: పండుగలు సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని దిల్‌సుక్‌నగర్ స్ఫూర్తి డిగ్రీ, పిజి కళాశాల కరస్పాండెంట్ చలమారెడ్డి, ప్రిన్సిపల్ మల్లికార్జున్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మలను సుందర ంగా తీర్చిదిద్ది సాంప్రదాయ దుస్తులతో కళాశాల ఆవరణలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పండుగల యొక్క విశిష్టత తెలిపేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆసరా పెన్షన్ కార్డులు అందజేత..

ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేస్తున్న ప్రాజెక్టు అధికారి మల్లికార్జున్, కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్..

నేరెడ్‌మెట్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ కార్డులను అందిస్తామని కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మల్కాజిగిరి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ప్రాజెక్టు అధికారి మల్లికార్జున్, నాయకులతో కలసి ఆసరా పెన్షన్ కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి మున్సిపల్ పరిధిలోని డివిజన్లలో అర్హులైన వారికి తప్పకుండా ఆసరా పెన్షన్ కార్డులను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఓ ధన్‌రాజ్, నాయకులు జిఎన్‌వి సతీష్,సత్యమూర్తి, సంతోష్, రాందాస్, ఉపేందర్, సంపత్, కన్నా, అజయ్, బ్రహ్మయ్య, గౌలికర్, దినేష్, సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: అర్హులైన లబ్ధిదారులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వినియోగించుకోవాలని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కార్యాలయంలో సరూర్‌నగర్, హయత్‌నగర్, ఉప్పల్ మండల పరిధిలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఆర్థికంగా ఆసరాగా నిలుస్తుందన్నారు. బడుగు, బలహీనవర్గాల పేదల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. సిఎం కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెళ్ళిల భారం తగ్గిందన్నారు. సుమారు 100మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయనంద్ గుప్తా, శరత్‌చంద్ర, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ సమస్య దీపావళిలోపు పూర్తి : ఎమ్మెల్యే

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లో ఉన్న రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని రాష్ట్ర ఐటీ శాఖమంత్రి కేటీఆర్‌ను కోరినట్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కరించాలని కోరుతూ మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్, నాగోల్ డివిజన్ పరిధిలోని రిజిస్ట్రేషన్ సమస్య దీపావళిలోపు పూర్తిచేసి ప్రజలకు తీపికబురు అందించాలని మంత్రి కేటీఆర్‌ని కోరినట్లు పేర్కొన్నారు. కొందరు ప్రబుత్వ అధికారుల తప్పిదం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఒక్క రూపాయి రుసుము చెల్లించకుండా రెగ్యులైజేషన్ చేయాలని తెలిపారు. అందుకు మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించి వెంటనే చీఫ్ సెక్రటరీతో మాట్లాడాలని పేర్కొన్నారు. కాలనీవాసులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శాశ్వత పరిష్కారం త్వరలో లభిస్తుందన్నారు. జఠిలమైన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తూ నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

సుభద్రానగర్‌లో ఘనంగా చండీహోమం

దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న కృష్ణయ్య తదితరులు

వనస్థలిపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: హయత్‌నగర్ లోని సుభద్రానగర్, భూలక్ష్మినగర్‌లో శక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మండపం వద్ద రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు వేద పండితుల ఆశీర్వచనాల మధ్య చండీహోమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేష్‌కుమార్, రాజేంద్రన్, నక్క వెంకటస్వామియాదవ్, ఎం.వికష్టారావు, జగన్నాథం, అంజి, కాశీపతి, పట్లోళ్ల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాహితి కళాశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లతో విద్యార్థులు

వనస్థలిపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ చైతన్యనగర్‌లోని సాహితీ మహిళా కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు కెకె గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్ పి.రాంరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ కళాశాలలో చేరి ప్రతి విద్యార్థికి ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. తమకళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అనంతరం మంచి కంపెనీలలో సెలక్ట్ అయి ఉద్యోగ నియామకపు పత్రం తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సీతారాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సుజాత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐఎస్ఓ జూనియర్ డిగ్రి కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కళాశాల ముందు బతుకమ్మ ఆడుతున్న విధ్యార్థులు సిబ్బంది

తార్నాక, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: తార్నాకలోని ఐఎస్ఓ జూనియర్, డిగ్రి కళాశాలల ఆద్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది రంగు రంగు పూలతో బతుకమ్మలను తయారు చేసి కళాశాల ముందు బతుకమ్మ ఆడిసందడి చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా. వినోద వెంకటస్వామి మాట్లాడుతూ ప్రకృతిని, పూలను ప్రేమించి ఆరాదించే సంస్రృతి తెలంగాణది అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, రాజశ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుజాత, వైస్ ప్రిన్సిపల్ ప్రదీపతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారికి పూజలు

అభిషేకం చేస్తున్న బ్రహ్మశ్రీ మనోహరశర్మ

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొత్తపేట శ్రీప్రసన్నమహాకాళి దేవాలయంలో 4వరోజు అమ్మవారు శ్రీమహాలక్ష్మి అలంకారంతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో చండీ ఉపాసకులు బ్రహ్మశ్రీ పాలెం మనోహరశర్మ నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు, అభిషేకాలు, శ్రీచక్రఅర్చన, దేవివిశేష మహాపూజ కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి, వెంకట్రావ్ తదితరులు

రామంతాపూర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ చైర్మన్ బండారు వెంకట్రావ్ ఆహ్వానంమేరకు ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పలువురు నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని శ్రీ లలితాదేవిగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బండారు వెంకట్రావ్, నాయకులు జనుంపల్లి వెంకటేశ్వరరెడ్డి, లేతాకుల రఘుపతిరెడ్డి, సూరం శంకర్, జెసిబి రాజు, శ్రీకాంత్, సంకూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి మండపాల వద్ద కార్పొరేటర్ శ్రీవాణి పూజలు

పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త : దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్‌లో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు అమ్మవారి మండపాల వద్ద శుక్రవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందిరానగర్‌లో శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని ఆలయాలవద్ద ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మణిందర్‌యాదవ్, వేణుగోపాల్, మనోహర్, దేవేందర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ కాలనీ ఫేజ్-1లోని అమ్మ వారి మండపాన్ని దర్శించుకున్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, తూము భూపాల్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, యాదగిరి, కాలనీ వాసులు తదితరులు (ప్రభాతవార్త, వనసలిపురం)

దుర్గామాతకు పూజలు కోట్ల శ్రీనివాస్

సైదాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: ఐఎస్‌సదన్ డివిజన్ వాణినగర్‌లోని అమ్మవారి మండపంలో పిసిసి డెలిగేట్ సభ్యుడు కోట్ల శ్రీనివాస్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ హుండీల లెక్కింపు

సైదాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం హుండీలను శుక్రవారం లెక్కించారు. హుండీల ద్వారా 90 రోజులకు గాను రూ.28,37,438ల ఆదాయం సమకూరింది. 263అమెరికాడాలర్లు, 10 యుఎఇ కరెన్సీ హుండీలలో ఉన్నాయి. ఎల్‌బినగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం కార్యనిర్వాహణాధికారి ప్రేమ్‌కుమార్ పర్యవేక్షణలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో హుండీల లెక్కింపు జరిగి ంది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, ధర్మకర్తలు శ్రీనివాస్, యాదిరెడ్డి, మల్లేష్‌గౌడ్, వెంకటిరెడ్డి, అఖిల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పోషకాహారంపై అవగాహన ఉండాలి: శోభఆనంద్‌రెడ్డి

సరూర్‌నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: పోషకాహారంపై మహిళలకు అవగాహన ఉండాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ 29వడివిజన్ కార్పొరేటర్ పెద్దబావి శోభఆనంద్‌రెడ్డి అన్నారు. ఐసిడిఎస్ నాదర్‌గుల్ సెక్టార్ గాంధీనగర్ అంగన్‌వాడి కేంద్రంలో ఏర్పాటుచేసిన పోషకాహార వారోత్సవాలకు కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం తయారు చేసుకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడంపై చైతన్యవంతులు కావాలని సూచించారు. గర్భిణీలు, తల్లులకు ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడి కేంద్రాల టీచర్లు, హెల్పర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు బిక్షపమ్మ, ఐడిఎస్ సూపర్ వైజర్ జ్ఞానకుమారి, స్థానిక టిఆర్ఎస్ నాయకురాలు మణెమ్మ, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

పూలను పూజించే సంస్కృతి తెలంగాణది కావడం గర్వకారణం: ఎమ్మెల్సీ కవిత

బతుకమ్మ సంబరాలకు హాజరైన ఎమ్మెల్సీ కవిత: చిత్రంలో మంత్రి సబితారెడ్డి, కృష్ణారెడ్డి, తీగల అనితా హరినాథ్‌రెడ్డి

సరూర్‌నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మీర్‌పేట్ మేడిబౌలిలో టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు విద్యాశాఖమంత్రి పి.సబితా ఇంద్రారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబింపజేసే పండుగల్లో పాల్గొనడం మనకందరికీ గర్వకారణమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మకు గుర్తింపు తీసుకొచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, తీగల అరుంధతి కృష్ణారెడ్డి, రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, తీగల హరినాథ్‌రెడ్డి, తీగల అమర్‌నాథ్‌రెడ్డి, మీర్‌పేట్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్‌చౌహాన్, అర్చన సేనాపతి, పలువురు కార్పొరేటర్లు, లెక్చరర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో శ్రీ విజయదుర్గమాత అమ్మవారు

శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో అమ్మవారు

సైదాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: సైదాబాద్‌లోని శ్రీ విజయదుర్గ మాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శ్రీ విజయదుర్గమాత శుక్రవారం శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శిక్షణ పూర్తయిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం : మంత్రి

సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్‌నగర్‌లోని మహిళా భవన్‌లో స్వయంఉపాధి శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. లియోకేర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ, బ్యూటిషియన్ కోర్సుల్లో శిక్షణనిచ్చి, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గ దీప్‌లాల్‌చౌహాన్, కార్పొరేటర్లు ఇంద్రావత్ రవినాయక్,అరుణప్రభాకర్‌రెడ్డి, విజయలక్ష్మి, నీలా రవినాయక్, ఉయ్యాల నవీన్‌గౌడ్, సిద్దాల లావణ్య బీరప్ప, వేముల నర్సింహ, మహిళా నాయకురాలు కళ్ళెం పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతలకు మేయర్ పూజలు

దుర్గామాతకు పూజలు చేసిన బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

సరూర్‌నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్టించిన దుర్గామాతలకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక పూజలునిర్వహించారు.కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ గుర్రం గూడతో పాటు ఆర్‌కెపురంలో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించిన ఆమె స్థానిక నాయకులతో కలిసి అమ్మవార్లకు పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, నాయకులు నవారు మల్లారెడ్డి, ఆదుళ్ళ ప్రతాప్‌రెడ్డి, ఏనుగు లక్ష్మారెడ్డి, గిరిగౌడ్, సురేందర్‌రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, వినోద్‌నాయక్, అమృతానాయుడు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలు కాలనీలో అతలాకుతలం ముంపునకు గురవుతున్న కాలనీలు

ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో కాలనీలు ముంపునకు గురవుతున్నాయి నాగోలు డివిజన్ బండ్లగూడ అయ్యప్పనగర్‌కాలనీ, మల్లికార్జున నగర్‌కాలనీలలో భారీ ఎత్తున వరదనీరు చేరాయి. దీంతో కాలనీవాసులు గురవుతున్నారు వరదనీటి కారణంగా కాలనీలో ముంపునకు గురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా మా కాలనీలో ముంపునకు గురవుతున్న ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఏడాదిలో పనులు పూర్తి: చింతల... కాలనీలో ముంపునకు గురికాకుండా రూ.49కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయని వచ్చే ఏడాదిలోగా పనులు పూర్తవుతాయని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు.భారీవర్షం కారణంగా అయ్యప్పకాలనీ ముంపున గురికావడంతో ఆయా ప్రాంతాలను కార్పొరేటర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు కాలనీలు ముంపుకు గురయ్యాయని, అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని వరదనీటి అవుట్‌ఫ్లో లేకపోవడం వల్లే కాలనీలో ముంపుకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో పనులు పూర్తయ్యే విధంగా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నేటినుండి జనప్రియ హోమ్స్‌లో శ్రీవారి బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: వనస్థలిపురం జనప్రియ హోమ్స్ కాలనీలోనిఇ శ్రీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి 22వ వారిక బ్రహ్మోత్సవాలను అక్టోబర్ 1వ తేదీనుండి 6వ తేదీవరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మన్ పి.వి.నర్సింహ్మారావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

బతుకమ్మ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి : భాగ్యలక్ష్మి

మలక్‌పేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: బతుకమ్మ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి, భాగ్యనగర్ జిలా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మిలు పేర్కొన్నారు. సలీంనగర్ సాయిబాబా దేవాలయంలో దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యార